# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 341 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 18 జూలై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఆకాశ్ ప్రైమ్ మిస్సైల్ పరీక్ష సక్సెస్



**న్యూఢిల్లీ జూలై17 (నమస్తే ఉదయం):** ఆకాశ్ ప్రైమ్ మిస్సైల్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. రక్షణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, దీనిని బుధవారం లద్దాఖ్‌లో పరీక్షించారు. 4,500 మీటర్ల ఎత్తులో పని చేసే విధంగా దీనిని రూపొందించారు. రెండు అత్యంత వేగవంతమైన గగనతల లక్ష్యాలను ఆకాశ్ ప్రైమ్ విజయవంతంగా ధ్వంసం చేసింది.



# బీఆర్ఎస్ వాళ్లు నా రూట్‌లోకి రావాల్సిందే

### 4 రోజులు టైమ్ తీసుకుంటారేమో అంతే: ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, జులై 17 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వ హామీని నాడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్వాగతించిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి తన సొంతింటి పార్టీపై సెటైర్లు వేస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వ ఆర్డినెన్స్ సరైందనేనని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ఈరోజు హైదరాబాద్‌లో గురువారం ఎమ్మెల్సీ కవిత తన నివాసంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఆర్డినెన్స్ వద్దని బీఆర్ఎస్ నేతలు చెప్పడం తప్పంటూ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. నిపుణులతో చర్చించిన తర్వాతే తాను ఆర్డినెన్స్‌కు మద్దతు ఇచ్చానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాంగ్రెస్ ఆర్డినెన్స్ సబబేబీఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత బిగ్ షాక్ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్పుండటం తప్పు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందేనంటూ చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయంపై వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో

..మిగతా 2లో

# కేసీఆర్ వచ్చి సూచనలు ఇస్తే స్వీకరిస్తాం



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### కేసీఆర్ కుటుంబం కడుపు నిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని విమర్శ

### కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సూచన

### తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానన్న రేవంత్ రెడ్డి

### ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ జూలై17 (నమస్తే ఉదయం)**

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి

..మిగతా 2లో




# వరుసగా 8వ సారి క్లీన్ సిటీగా ఇండోర్

### స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు అందజేత

### ఢిల్లీలో విజేతలకు అవార్డులను అందజేసిన రాష్ట్రపతి ముర్ము

### రెండో స్వచ్ఛమైన నగరంగా సూరత్, మూడో స్థానంలో ముంబయి మహా నగరం

### స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో ఏపీలోని ఐదు నగరాలకు చోటు

**న్యూఢిల్లీ జూలై17 (నమస్తే ఉదయం)**

దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ సిటీ మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులలో ఇండోర్ వరుసగా ఎనిమిదో ఏడాది భారతదేశంలోని అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవార్డు అందుకుంది. ఇక, రెండో స్వచ్ఛమైన నగరంగా సూరత్, మూడో స్థానంలో ముంబయి మహా నగరం నిలిచింది.

స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 అవార్డుల విజేతలను మంగళవారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవాళ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు అవార్డులను అందజేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన వేడుకల్లో 'స్వచ్ఛ' జాబితాలో నిలిచిన నగరాలకు అవార్డులను ప్రదానం చేశారు.

కేంద్రం ప్రకటించిన

..మిగతా 2లో

## ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

### పసలేని వాదనలతో ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు

### అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్ రావాలి

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ



**హైదరాబాద్ జూలై 17 (నమస్తే ఉదయం)**

హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢల్లీ విరీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను

..మిగతా 2లో

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

### సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి

### ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణకు మద్దతు

### సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్ జూలై 17 (నమస్తే ఉదయం)**

పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷%-%లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు,

..మిగతా 2లో



## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

### గచ్చిబౌలి పీఎస్ కేసు కొట్టివేత

**హైదరాబాద్ జూలై 17 (నమస్తే ఉదయం)**

తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోద్కెన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడిరచింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోద్కెన కేసును హైకోర్టు కొట్టేసింది.

# ట్విట్టర్ వేదికగా కలెక్టర్‌ని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

## ఎన్ఏఎస్ ఫలితాల్లో... దేశవ్యాప్తంగా ఉన్నత ప్రతిభ కనబరిచిన

## 50 జిల్లాలో తెలుగు రాష్ట్రాల్లో ఒక్క జనగాం కే చోటు

## కలెక్టర్ దిశానిర్దేశంతో అభ్యసన ఫలితాల సాధనలో విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

జనగామ, జులై 17 (నమస్తే ఉదయం):ఎన్ఏఎస్ ఫలితాల్లో... దేశవ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 50 జిల్లాలో జనగాంకి చోటు దక్కిన నేపథ్యంలో.... నిత్యం సమీక్షలు, సందర్శనలతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిశా నిర్దేశం వేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను గురువారం ట్విట్టర్ వేదికగా కలెక్టర్ ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అభినందించారు. నిరంతరం సమీక్షలు, పరిశీలనలతో.. జిల్లా విద్యాశాఖ కు దేశ వ్యాప్తంగా వివిధ అంశాల్లో మంచి ర్యాంకులు వచ్చేలా చేసిన కలెక్టర్ కి డిఈఓ భోజన్న,జిల్లా విద్య శాఖ సిబ్బంది ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ..... ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందిస్తున్న క్రమంలో.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాల్సిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ఎన్ఏఎస్ ఫలితాల్లో జనగాం... 50 ఉత్తమ జిల్లాల్లో చోటు రావడానికి గల కారణాలు కలెక్టర్ మాటల్లోనే, ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు... బంగారు భవిష్యత్తు కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా పాఠ్యాంశాల బోధన తీరు ఉండాలని కార్యాచరణ రూపొందించామన్నారు.ప్రతి విద్యార్థి లో అంతర్గతంగా ప్రతిభ దాగి ఉంటుందని... ఉపాధ్యాయులు వారి బోధన తీరుతో వారిలో ఉన్న సామర్థ్యాలు గుర్తించినప్పుడు అవి బయటకు వస్తాయన్నారు..ఇందులో భాగంగానే... ఎన్ఏఎస్ పరీక్ష కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు.వివిధ శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు సాధికారత కల్పించి.. ప్రశ్నల నిధి ని తయారీ చేసి.. సబ్జెక్ట్ ఫోరమ్‌ల ద్వారా ఉపాధ్యాయులకు



కలెక్టర్ సన్మానిస్తున్న అభి గౌడ్

క్రమం తప్పకుండా ఆన్‌లైన్ సెషన్‌లను ఏర్పాటు చేశామన్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఎన్ఏఎస్ సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహించి... నిరంతర మూల్యాంకనం కోసం వారాంతపు లఘు పరీక్షలు (స్లిప్ టెస్ట్స్) నిర్వహించి.... తరగతి స్థాయిలో ప్రతిరోజూ నమూనా ప్రశ్నలు చర్చించడం,ఉపాధ్యాయులచే విద్యార్థుల దత్తత, మార్గదర్శకత్వం, ఎన్ఏఎస్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించామన్నారు. ప్రతి నెలా పాఠశాల సముదాయ (స్కూల్ కాంప్లెక్స్) స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించి..ఈ సమావేశాలలో ఎన్ఏఎస్ మోడల్ ప్రశ్నపత్రాల తయారీ అలాగే చర్చ, ముఖ్యమైన అధ్యాయాలపై విద్యార్థులు (ఫోకస్)దృష్టి సారించేలా చేశామన్నారు. ప్రతి నెలలో మండల స్థాయి (రివ్యూ మీటింగ్స్) సమీక్ష సమావేశాలు నిర్వహించి..జిల్లా స్థాయిలో అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించామన్నారు. ఎన్ఏఎస్ సర్వే కోసం నిర్దేశించిన మూల్యాంకన పద్ధతులను అనుసరించి.... ఎన్ఏఎస్ రాష్ట్ర స్థాయి మాక్ టెస్ట్‌ల నిర్వహణ జరిగిందన్నారు.డిఆర్పి లు రూపొందించిన ప్రత్యేక సాధన సామగ్రి చాలా ఉపయోగ పడిందన్నారు సీనియర్ ప్రధానోపాధ్యాయులు, డిఆర్పి లతో కూడిన ప్యానెల్ పర్యవేక్షణ బృందాల తో ఎప్పటికప్పుడు తనకీలు నిర్వహించి ,వారితో ఎన్ఏఎస్ పరీక్షలపై సంపూర్ణ అవగాహన పర్చాంమన్నారు.ప్యానెల్ తనిఖీ సభ్యుల ద్వారా (ఆన్-ది-స్పాట్) లో ఎన్ఏఎస్ ప్రశ్నల సరళి పై చర్చించి వారి ద్వారా విద్యార్థుల్లో సామర్థ్య నిర్మాణం చేశామన్నారు.. లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఓపెన్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్, టి -సాట్ లైవ్ ఎక్స్‌పర్ట్ మార్గదర్శకత్వంతో ఎన్ఏఎస్ సంసిద్ధత కోసం ఐసీటీ పరిజ్ఞానాన్ని వినియోగాన్నీ పెంచామన్నారు.తల్లిదండ్రులు-ఉపాధ్యాయ సమావేశాలలో (పీటీమ్ లు) తల్లిదండ్రులలో ఎన్ఏఎస్ పై అవగాహనను పెంపొందించి వారి పిల్లలు ఇంటి వద్ద చదివేటట్లుగా తీరిదిద్దానన్నారు.. విద్యార్థుల గైర్హాజరు తగ్గించి ఎన్ఏఎస్‌సంసిద్ధత కోసం విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకున్నారన్నారు.ఉపాధ్యాయులచే క్రమం తప్పకుండా పర్యవేక్షణ కోసం విద్యార్థులతో వాట్సాప్ గ్రూపులను సృష్టించి.. ఎన్ఏఎస్ పరీక్ష పట్ల భయాన్ని తగ్గించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు.జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా (మాక్) నమూనా పరీక్షలు నిర్వహించి....విద్యార్థులతో నేరుగా సంభాషించడానికి వర్చువల్ సమావేశాలు నిర్వహించామన్నారు.ముఖ్యంగా 3వ తరగతి విద్యార్థులలో పఠన నైపుణ్యాలను పెంపొందించడానికి రీడింగ్ రైటింగ్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్ లు ఏర్పాటు చేశామన్నారు.నవంబర్ 15, 2024 నుండి ప్రత్యేక అధ్యయన తరగతులు నిర్వహించి ఆ సమయంలో అన్ని పాఠశాలల్లో ఎన్ఏఎస్ నమూనా ప్రశ్నలను రోజువారీ సాధన చేపించామన్నారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కు శాలువతో సత్కరించిన రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్. దేశంలో ఉన్న అన్ని జిల్లాలో జనగామ జిల్లాని 50 స్థానం లో నిలిపిన జనగామ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కు శాలువతో సన్మానించి సత్కరించిన రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్. ఈ సందర్భంగా అభి గౌడ్ మాట్లాడుతూ... దేశంలోనే జనగామ జిల్లాని ప్రత్యేక స్థానంలో నిలపడం , నిలవడం చాలా గర్వకారణం అన్నారు. దానికి ఎంతో కృషి చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా అధికార బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ విషయం జిల్లా ప్రజలంతా హర్షించదగ్గ విషయం అన్నారు. దీనికి కారణం అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేసి ప్రజా సేవలో నిమగ్నం అయ్యి ఉత్తమ ఫలితలను తెచ్చారన్నారు . ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తమ కుటుంబాలుగా భావించి ఈ స్థానంలో నిలబెట్టినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ వచ్చి సూచనలు ఇస్తే స్వీకరిస్తాం

మొదటి పేజీ తరువాయి...

ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని, ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయిహైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లోఎందుకు కలిశారు. కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటున్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి ఫామ్ హౌస్ కి వెళ్ళాలా అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

మొదటి పేజీ తరువాయి...

ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడిరచారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

## సిట్ ముందు వాంఙ్మూలం ఇచ్చిన తీన్మార్ మల్లన

హైదరాబాద్, జులై 17 (నమస్తే ఉదయం)



బీఆర్ఎస్ పాలనలో వేల ఫోన్లు ట్యాప్ చేసి ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేసిందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శించారు. గురువారం ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. విచారణ అనంతరం మల్లన్న విరీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టు సానుభూతిపరులనే ఆరోపణలతో మా ఫోన్లు ట్యాపింగ్ చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తన రెండు ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా, ప్రజల అభిష్టానికి మద్దతుగా పోరాడుతున్నాననే నా ఫోన్ ట్యాప్ చేశారన్నారు. నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని.. మా కదలికలు తెలుసుకోవడానికి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని.. ట్యాపింగ్‌కి పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో నా అభిప్రాయాన్ని సిట్ అధికారులకు చెప్పానని.. అవసరమైతే మళ్ళీ పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.



# కేజీబీవీలపై దుష్ప్రచారాలను ఆపాలి

## అకారణంగా కేజీబీవీల ఎస్ఓలను బాధ్యులు చేయొద్దు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై17(నమస్తే ఉదయం) కేజీబీవీ విద్యాలయాల ఎస్ఓలపై విద్యార్థి సంఘాలు చేస్తున్న అరోపణలు మనస్తాపానికి గురి చేస్తున్నాయని కేజీబీవీ ఎస్ఓలు ఆవేధన వ్యక్తం చేశారు. గురువారం జిల్లాలోని కేటిదొడ్డి, ఇటిక్యాల, మానవపాడు, ఉండవెల్లి, రాజోలీ ఎస్ఓలు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీలక్ష్మీనాయరాణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఓ లపై విద్యార్థి సంఘాలు అవాస్తవాలు ఆరోపిస్తున్నారని దీని వల్ల మానసిక క్షోభకు గురువుతున్నట్లు వారు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ కు విన్నపించారు. ఈ సందర్భంగా ఎస్ఓలు మాట్లాడుతూ...తెలంగాణలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, అమ్మాయిలకు ఉచిత వసతి, భోజనం వంటి సౌకర్యాలు కల్పించడంతో కేజీబీవీల్లో అడ్మిషన్లకు కోసం భారీగా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. చాలా స్కూళ్లలో సీట్ల సంఖ్యకు మించి అడ్మిషన్లు జరుగుతున్నాయి. గతేడాది కంటే ఈ ఏడాది అడ్మిషన్లు బాగా పెరిగాయని పేర్కొన్నారు. అంతే కాకుండా కేజీబీవీలలో నాణ్యమైన విద్యను అందించడంతో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారని తెలిపారు.గద్వాల జిల్లాలో ఉన్న అయా కేజీబీవీల్లో కొన్నిసార్లు అనుకోని సంఘటనలు జరిగాయని, దానికి అనేక కారణాలు ఉన్నాయని వారు అన్నారు. కేజీబీవీలలో అడ్మిషన్ల ఒత్తిడి తీవ్రంగా ఉందని, 6 వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రతి క్లాసులో పరిమితికి మించి అడ్మిషన్లను విద్యార్థి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారని గుర్తు చేశారు. రాజకీయవేతలు, స్థానిక లీడర్లు, మాజీ ప్రజా ప్రతి నిధుల ఒత్తిడి మేరకు సీట్ల సర్దుబాట్లు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఒత్తిడి, మానసిక ఒత్తిళ్లతో . కేజీబీవీలో చేరిన కొంత మంది విద్యార్థులు హాస్టల్లో ఉండకూడదనే నిర్ణయంతో వారి ప్రాణాల మీదకు కొని తెచ్చుకుంటున్నారని తెలిపారు. విద్యార్థినిలు చేస్తున్న చిన్న చిన్న తప్పిదాలే మొత్తం కేజీబీవిలకే తలంపుగా మారిందని, దీనికి తోడు ఎస్ఓలను అకారణంగా బలి చేస్తూ సోషల్ మీడియాలో పలు వార్తలు వైరల్ అవుతున్నాయన్నారు. కొందరు విద్యార్థి సంఘాలు, రాజకీయ నాయకులు వారికి అడ్మిషన్స్ ఇవ్వలేదని మనస్సులో పెట్టుకుని పత్రికలలో అవకాశం వచ్చిన ప్రతిసారి బ్యాడ్ పబ్లిసిటి చేసి, ఎస్ఓలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. అన్నింటికి ఎస్ఓల పై ఆరోపణలు చేయడం ఇది ఏ మాత్రం సమంజసం కాదని, దీని వల్ల ఎస్ఓలకు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని వారు తమ ఆవేధనను వ్యక్తపరిచారు. చేయని తప్పిదాలను కూడా ఎస్ఓ ల నిర్లక్ష్యంగా బావించి ఎస్ఓలను బాధ్యులు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కేజీబీవీ ఎస్ఓలు మనస్తాపానికి గురికాకుండా తమకు భరోశా కల్పించాలని కోరినట్లు తెలిపారు.

# వరుసగా 8వ సారి క్లీన్ సిటీగా ఇండోర్

మొదటి పేజీ తరువాయి...

ఈ స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో ఏపీలోని ఐదు నగరాలకు చోటు దక్కింది. విశాఖపట్నం జాతీయస్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డు దక్కించుకుంది. రాజమండ్రికి రాష్ట్రస్థాయిలో మినిస్టీరియల్ అవార్డు లభించింది. స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, తిరుపతి, గుంటూరు ఎంపికయ్యాయి.

# బీఆర్ఎస్ వాళ్లు నా రూట్‌లోకి రావాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

అంటూ చమత్కరించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం బహిరంగ మద్దతు ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చారు.

### బీఆర్ఎస్ వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నా

మరోవైపు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపైనా ఎమ్మెల్సీ కవిత స్పందించారు. మల్లన్న చేసిన కామెంట్స్‌కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చారు.

# ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

మొదటి పేజీ తరువాయి...

తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన విరీడియాతో మాట్లాడుతూ.. విరీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌విరీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బెసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ విరీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ విరీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. విరీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, విరీ మామ కేసీఆర్ వచ్చి విరీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌విరీట్‌లు పెట్టి కోడిగుడ్డు విరీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

# రైతులకు అండగా బిజెపి

### దిగివచ్చిన కంపెనీలు ఉత్పత్తులను కొంటామని హామీ:

### కలెక్టరేట్ ధర్నాలో రైతులకు మద్దతుగా బిజెపి నాయకులు


రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న కలెక్టర్ సంతోష్


కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 17(నమస్తే ఉదయం) గద్వాల నడిగడ్డలో సీడ్ ఉత్తనోత్పత్తిలో పత్తి రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని బిజెపి ప్రశ్నిస్తున్నది. వారం రోజుల క్రితం పత్తి రైతులకు జరుగుతున్న అన్యాయంపై పాత బస్టాండ్ లో ఒకరోజు ధర్నా నిర్వహించామని దాని ఫలితంగానే అధికారులలో చలనం వచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు.గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన ధర్నాలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ... విత్తనాలు ఇచ్చిన కంపెనీలో ఎంత పంట పండిన తీసుకోవాలని రెండు క్వింటాలే కొంటామని చెప్పడం మోసం చేసినట్టని వివరించారు ప్రభుత్వం విత్తన కంపెనీలు సీడ్ ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కలెక్టర్ రేట్ లో కంపెనీలు ,ఆర్గనైజర్ల పై నిర్వహిస్తున్న సమావేశంలో తమకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

**దిగివచ్చిన కంపెనీలు**

తాము రైతులకు అండగా ఉండి రైతుల పక్కన పోరాటం చేశామని అదేవిధంగా అధికారులకు సూచనలు చేయడంతో వారు కంపెనీ అధినేతలతో గట్టిగా మాట్లాడి కంపెనీ దిగివచ్చే విధంగా చేయడంపై జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రైతుల పండించిన పంట మొత్తం కంపెనీలు తీసుకుంటాయని చెప్పడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ రైతుల పక్షాన ఉంటుందని వారికి ఏ సమస్య వచ్చిన తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరములు పట్టణ అధ్యక్షురాలు బాలిక జయశ్రీ జిల్లా ఉపాధ్యక్షుడు ధరూర్ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగ



### టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, జూలై 17 (నమస్తే ఉదయం) తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగ జరుపుకుంటున్నామని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బోనాల జాతర సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం లోని పలు డివిజన్లో బోనాల ఉత్సవాలకు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా బండి రమేష్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు, టెంపుల్ కమిటీ చైర్మన్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్, మహిళ నాయకురాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మీ సేవా సెంటర్‌లో అక్రమ వసూళ్లు



గట్టు, జూలై 17(నమస్తే ఉదయం)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియ కొందరు మీ సేవా సెంటర్ నిర్వాహకులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని.. కొందరు మీ సేవా సెంటర్, ఇంటర్నెట్ నిర్వాహకులు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో దరఖాస్తుకు రూ.500 నుంచి వెయ్యి వరకు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కేటిదొడ్డి మండల కేంద్రంలోని "కృష్ణ మీ సేవా సెంటర్" నిర్వహించడానికి ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు లేవు. కాని మీ సేవా చిహ్నంతో "కృష్ణ మీ సేవా సెంటర్" నేమ్ బోర్డు రాసుకొని దర్జాగ మీ సేవ సెంటర్ ను నిర్వహిస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని ప్రజలు ఆరోపించారు. వాస్తవంగా మీ సేవా సెంటర్ నిర్వ హించడానికి ప్రభుత్వ అనుమతులు తప్పని సరి. కాని సెంటర్ నిర్వాహకులు ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా "కృష్ణ మీ సేవ సెంటర్" ఏర్పాటు చేసుకుని నిర్వహించడం పై పలు అనుమానాలకు దారి తీస్తోంది. రేషన్ కార్డు కోసం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొని తమకు తెలిసిన మీ సేవా సెంటర్ లలో ప్రభుత్వ వెబ్ సైట్ ద్వార అప్లై చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. అంతేకాకుండా ఒక్కో రేషన్ కార్డుకు రూ.500- రూ.1,000 వరకు వసూళ్లు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా బహిరంగానే అనుమతులు లేని మీ సేవా సెంటర్ లో వినియోగదారుల జేబులకు చిల్లిలు పడుతున్నా జిల్లా ఈడిఎం ఎలాంటి తనిఖీలు చేయకపోవడంపై పలు అనుమానాలకు దారి తీస్తోంది. అంతే కాకుండా రేషన్ కార్డు దరఖాస్తుదారుల నుంచి అధిక వసూళ్లకు పాల్పడుతున్న ఆరోపణలు వస్తున్న చర్యలు తీసుకోవలసిన ఈడిఎం అధికారి కేవలం కార్యాలయాల కే పరిమితమైనారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఈడిఎం ను వివరణ కోరగా.. మా దృష్టికి రాలేదన్నారు. ఒక వేళ బాధితులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



## దేవాదుల కాలువల ద్వారా చెక్ డ్యాంలు, చెరువులు, కాలువలు నింపాలి

### ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రిగా ఉండి దేవాదుల కాలువలను నిర్లక్ష్యం చేసారు

### నేను ఎమ్మెల్యే అయ్యాక సొంత ఖర్చులతో కాలువలు క్లీన్ చేయించాను

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ, జులై 17 (నమస్తే ఉదయం): జిల్లా లోనిపాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో పాలకుర్తి శాసన సభ్యురాలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , నియోజకవర్గంలోని సాగునీటి పరిస్థితులను, ప్రాజెక్టుల పురోగతిని, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అవసరమైన చర్యలను అధికారులతో సమీక్షించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాలు తక్కువగా నమోదవుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ముందస్తు చర్యలు చేపట్టడం చాలా అవసరం. సాగునీటి పంపకాల్లో జాప్యం జరగకుండా చూడాలి. అవసరమైతే ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి సమస్యలన్నీ తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాను అని స్పష్టం చేశారు.. అలాగే, తక్షణం సాగునీటి సరఫరా కోసం నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆయకట్టు ప్రాంతాల రైతులకు నష్టాలు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. చెరువులు, పంప్‌హౌసులు, కాలువలు తదితర మౌలిక సదుపాయాల్లో లోపాలుంటే వెంటనే పరిష్కరించాలి అని సూచించారు.. అధికారులు కూడా ఎమ్మెల్యే ఆదేశాలను పాటిస్తూ తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని, రైతులకు తక్కువ సమయంలో అవసరమైన నీరు అందుబాటులోకి వచ్చేలా చర్యలు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ సమీక్ష సమావేశంలో ఇర్రిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఇరిగేషన్ శాఖ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, సహాయ ఇంజినీర్లు, పాల్గొన్నారు.. కార్యక్రమం ముగింపున ఎమ్మెల్యే అధికారులతో కలిసి త్వరలోనే ప్రాజెక్టుల ప్రాంగణాలను పరిశీలించేందుకు పిలుపునిచ్చారు..




## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్ సేఫ్టీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్‌పల్లి, జూలై 17 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ మెయిన్ రోడ్ లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్లపై గుంతలను పూడ్చే పనులను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లపై గుంతలను పూడ్చే పనులు చురుకుగా జరుగుతున్నాయి అని, వాహనదారుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసేందుకు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ముఖ్య ప్రదేశాలలో గుంతలు పూడ్చడం, క్యాచ్‌పిట్‌లను రిపేర్ చేయడం, సెంట్రల్ మీడియన్‌లకు చిన్న మరమ్మతులు చేయడం వంటి పనులను వేగవంతం చేస్తున్నామని అన్నారు. ఈ పనులను ఒక వారం రోజులలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, తద్వారా రోడ్లు వాహనదారులకు సురక్షితంగా సౌకర్యవంతంగా మారతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తూ, స్థానిక ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్న. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం సహకారంతో, నాణ్యమైన పదార్థాలతో గుంతలను పూడ్చడం జరుగుతోందని, తద్వారా రోడ్లు దీర్ఘకాలం పాటు మన్నికగా ఉంటాయి అలానే ప్రజలు తమ ప్రాంతంలోని రోడ్ల సమస్యలను జిహెచ్ఎంసి హెల్ప్‌లైన్ నంబర్ 155304 లేదా "మై జిహెచ్ఎంసి" యాప్ ద్వారా నమోదు చేయవచ్చు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, దేవి సిబ్బంది, డివిజన్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## రైల్వే జీఎంని కలిసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### కాజీపేట బస్ స్టాండ్ ఏర్పాటు స్థల ప్రక్రియ వేగవంతం చేయాలని వినతి

### కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని జిఎంను కోరిన ఎమ్మెల్యే

వరంగల్ జూలై 17 ( నమస్తే ఉదయం బ్యూరో)సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ గా నూతనంగా నియమితులై నేడు కాజీపేటకు విచ్చేసిన సంజయ్ కుమార్ శ్రీవాస్తవ్ ను కాజీపేట రైల్వే స్టేషన్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.హనుమకొండ నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కి రోడ్డు మార్గం కాజీపేట మీదుగా ఉన్నదని కాజీపేట లో బస్ స్టాండ్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గతంలోనె రైల్వే శాఖకు కాజీపేట రైల్వే స్టేడియం లో ఉన్న స్థలాన్ని మంజూరు చేయాలని కోరడం జరిగిందని బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థల కేటాయింపు ప్రక్రియ సానుకూల దృక్పథంలో వేగవంతం చేయాలని లేఖ ద్వార పేర్కొన్నారు.కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ,ఉపాధి రంగాల్లో 50% ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.గతంలో ఆగిపోయిన రైళ్లను పునః ప్రారంభించి కాజీపేటలో హాల్డింగ్ కల్పించాలని కోరారు.రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.జంట నగరాలుగా ఉన్న ఈ ప్రాంతంలో రైల్వే డివిజన్ ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు.ఎమ్మెల్యే నాయిని కోరిన అంశాలపై సానుకూలంగా జిఎం స్పందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,విజయ శ్రీ రజాలి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుష్ పాల్గొన్నారు.



## వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యేలు, మేయర్, కమిషనర్

### వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే లు మేయర్ , కమీషనర్

**వరంగల్ జూలై 17 (నమస్తే ఉదయం బ్యూరో):**

వరంగల్, హనుమకొండ, కాజీపేట శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంగా ప్రజల అవసరాలకు నీరు ప్రధానంగా ఉంటదని అధికారులు,సిబ్బంది సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి, నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులతో కలసి వడ్డేపల్లి ఫిల్టర్ కాజీపేట వాటర్ ట్యాంక్ లను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ పరిశీలించారు.ఫిల్టర్ బెడ్ లోపల నీటి శుద్ధి పద్ధతిని,నిల్వ సామర్థ్యం లను క్షుణ్ణంగ పరిశీలించారు. పెరుగుతున్న జనాభా అవసరాల దృష్ట్యా ఫిల్టర్ బెడ్ మరమత్తులకు రూ.2.50 కోట్ల పై చిలుకు నిధులతో సుందరీకరణ పనులను చేస్తామని తెలిపారు.నూతనంగా 5 ఎం ఎల్ డి కెపాసిటీగల ట్యాంక్ లనుగోపాలపూర్,కాజీపేట,వడ్డేపల్లి లలో నిర్మించాలని కావాల్సిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.నీటి సరఫాలో అధికారులకు క్షేత్ర స్థాయి సిబ్బందికి సమన్వయ లోపం వలన ప్రజకు నీటి సమస్య కలుగుతుందని తెలిపారు.ఫిల్టర్ బెడ్ బయట లోపల నిఘానేత్రాలు ఉండేలా చూడాలని సూచించారు. నీటి రవాణా సక్రమంగా ఉండేలా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని,మరమత్తుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని కోరారు.అనంతరం వనమహోత్సవంలో మున్సిపల్ ఉద్యాన విభాగం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ సుధారాణి, కమీషనర్ చాహత్ తో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తమైన జలమండలి



హైదరాబాద్, జూలై 17(నమస్తే ఉదయం)నగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ లు (ఈఆర్టీ), ఎస్పీటి వాహనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరచూ సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్హోళ్లు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాలపైన ఈ బృందాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు 24 గంటలు క్షేత్ర స్థాయిలో సిబ్బందితో పర్యవేక్షించుకోవాలని సూచించారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, డీప్ మ్యాన్‌హోళ్ల దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా చూడాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733